# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.30.04.2025.

## గౌరవ ప్రధాన మంత్రి గారి పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపులు

గుంటూరు జిల్లా, వెలగపుడి నందు అమరావతి రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమం సందర్భంగా భారత ప్రధాని శ్రీ గౌరవనీయులు నరేంద్ర మోడి గారు మరియు ఇతర ప్రముఖుల పర్యటన సందర్భంగా కార్యక్రమమునకు వచ్చు వాహనములకు ట్రాఫిక్‌ను సక్రమంగా క్రమబద్ధీకరించడానికి వీలుగా సాధారణ ప్రజల సమాచారం కోసం దీని ద్వారా తెలియజేస్తున్నాము. **02-05-2025** ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 10.00 గంటల వరకు, క్రింది విధముగా ట్రాఫిక్ మళ్లింపులు జరుపబడును.

**VVIP & VIP లు మరియు ప్రముఖ వ్యక్తులు, నాయకులు**: నోవోటల్ హోటల్ నుండి మహానాడు జంక్షన్, రమేష్ హాస్పిటల్ జంక్షన్, బెంజ్ సర్కిల్ వద్ద కుడివైపుకు తిరిగి MGరోడ్ మీదుగా PCR జంక్షన్, PCR ఫ్లైఓవర్, వినాయక టెంపుల్, సీతమ్మవారి పాదాలు అండర్ పాస్, ప్రకాశం బ్యారేజి మీదుగా సభా ప్రాంగణమునకు వెళ్ళవలెను.

**భారీ వాహనములు మరియు లారీల మళ్లింపులు** :

అన్ని భారీ వాహనములు మరియు లారీలను **02-05-2025** ఉదయం 05:00 గంటల నుండి సాయంత్రం 10.00 గంటల వరకు మరియు ఈ క్రింద సూచించిన విధముగామళ్ళించడం జరుగుతుంది.

1. గుంటూరు నుండి విశాఖపట్నం వైపునకు వెళ్ళు భారి వాహనములు మరియు మధ్యతరా వాహనములు బుడంపాడు క్రాస్ వద్ద నుండి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు, పెనుముడి బ్రిడ్జి, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

2. విశాఖపట్నం నుండి చెన్నై వెళ్ళు భారి వాహనములు మరియు మధ్యతరా వాహనములు హనుమాన్ జంక్షన్ వద్దనుండి మళ్ళించి గుడివాడ, పామర్రు, అవనిగడ్డ రేపల్లె, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా వెళ్ళవలెను.

3. చెన్నై నుండి విశాఖపట్నం వెళ్ళు భారి వాహనములు మరియు మధ్యతరా వాహనములు త్రోవగుంట వద్ద మళ్ళించి చీరాల, బాపట్ల, రేపల్లి, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్ళవలెను. చెన్నై నుండి హైదరాబాద్ వైపు వెళ్ళు భారి వాహనములు మరియు మధ్యతరా వాహనములు మేదరమెట్ల వద్ద మళ్ళించి అద్దంకి, పిడుగురాళ్ళ, నడికుడి, దామచర్ల మిర్యాలగూడ, నార్కెటపల్లి మీదుగా వల్లవలెను

**కార్యక్రమమునకు వచ్చు వాహనములు: (బస్సులు, కార్లు, మరియు ఇతర వాహనములు) మళ్ళింపులు.**

1. i) ఏలూరు జిల్లా ప్రాంతముల నుండి వచ్చు బస్సులు (350) వారికి ఇచ్చిన జి.పి.యస్ రూటు ప్రకారము రూటు-1 చిన్నఅవుటు పళ్ళి వద్ద పచ్చిమ బైపాస్ మీదుగా ముస్తాబాద్ వరకు వెళ్ళి అక్కడ సర్వీస్ రోడ్ లోకి దిగి ఎడమ వైపుకు దిగి నున్న బైపాస్ మీదుగా మన గ్రామం జంక్షన్ వరకు వచ్చి ఇన్నర్ రింగ్ రోడ్ మీదుగా కండ్రిక జంక్షన్, పైపుల రోడ్ వద్ద కుడివైపుకు తిరిగి వై.వి రావు ఎస్టేట్ పాముల కలువ వద్ద వెస్ట్ బైపాస్ సర్వీస్ మీదుగా నల్లకుంట అండర్ బైపాస్ బ్రిడ్జి, కృష్ణానది ఐకానిక్ మీదుగా వెలగపూడి సభా ప్రాంగనమునకు మళ్ళించ బడును. వారు వారి బస్సులను పార్కింగ్ -6 లో పార్క్ చేసుకొనవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

ii). ఏలూరు జిల్లా, కైకలూరు, కలిదిండి, మందవల్లి , ముదినేపల్లి, నుండి వచ్చు 60 బస్సులు వారికి ఇచ్చిన జి.పి.యస్. రూటు-3 ప్రకారం బందరు రోడ్డు పై బెంజ్ సర్కిలు వరకు వచ్చి అక్కడనుండి స్క్రూ బ్రిడ్జి , వారది మీదుగా తాడేపల్లి మీదుగా మంగళగిరి వరకూ వెళ్ళి , NRI వరకూ వెళ్ళి , ఎరుబాలెం మీదుగా సభా ప్రాగానంకు చేరుకొని

పార్కింగ్ -1 లో పార్క్ చేసుకొనవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

2. కృష్ణా జిల్లాకు చెందిన 620 బస్సులు వారికి ఇచ్చిన జి.పి.యస్. రూటు-3 బందర్ రోడ్డు మీదుగా బెంజ్ సర్కిల్ వరకు వచ్చి అక్కడనుండి స్క్రూ బ్రిడ్జి , వారది మీదుగా తాడేపల్లి మీదుగా మంగళగిరి వరకూ వెళ్ళి , NRI వరకూ వెళ్ళి , ఎరుబాలెం మీదుగా సభా ప్రాగానంకు చేరుకొని పార్కింగ్ -1 లో పార్క్ చేసుకొనవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

3. i) యన్.టి.ఆర్.జిల్లా గ్రామీణ ప్రాంతములకు చెందిన జగ్గయ్య పేట, నందిగామ, మైలవరం, తిరువూరు నియోజక వర్గముల నుండి వచ్చు 390 బస్సులు వారికి ఇచ్చిన జి.పి.యస్. రూటు-1 ప్రకారము ఇబ్రహింపట్నం రింగ్ మీదుగా నల్లకుంట వద్ద ఎడమవైపు తిరిగి పచ్చిమ బైపాస్ సర్వీస్ రోడ్ లోకి వెళ్ళి 'U" తిరిగి వెస్ట్ బైపాస్ వంతెన మీదుగా కృష్ణానది ఐకానిక్ మీదుగా వెలగపూడి సభా ప్రాంగనమునకు మళ్ళించ బడును. వారు వారి బస్సులను పార్కింగ్ -6 లో పార్క్ చేసుకొనవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

ii). యన్.టి.ఆర్.జిల్లా అర్బన్ ప్రాంతము అనగా విజయవాడ నగరము నుండి పార్టు-1 ప్రాంతములకు చెందిన 130 బస్సులు వారికి ఇచ్చిన జి.పి.యస్. రూటు-3 ప్రకారము బెంజ్ సర్కిలు వరకు వచ్చి అక్కడనుండి స్క్రూ బ్రిడ్జి , వారది మీదుగా తాడేపల్లి మీదుగా మంగళగిరి వరకూ వెళ్ళి , NRI వరకూ వెళ్ళి , ఎరుబాలెం మీదుగా సభా ప్రాగానంకు చేరుకొని పార్కింగ్ -1 లో పార్క్ చేసుకొనవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

iii). యన్.టి.ఆర్.జిల్లా అర్బన్ ప్రాంతము అనగా విజయవాడ నగరము నుండి పార్టు-1 ప్రాంతములకు చెందిన 120 బస్సులు వారికి ఇచ్చిన జి.పి.యస్. రూటు-1 ప్రకారము

పైపుల రోడ్ వద్ద కుడివైపుకు తిరిగి వై.వి రావు ఎస్టేట్ పాముల కలువ వద్ద వెస్ట్ బైపాస్ సర్వీస్ మీదుగా నల్లకుంట అండర్ బైపాస్ బ్రిడ్జి, కృష్ణానది ఐకానిక్ మీదుగా వెలగపూడి సభా ప్రాంగనమునకు మళ్ళించ బడును. వారు వారి బస్సులను పార్కింగ్ –6 లో పార్క్ చేసుకొనవలెను. అదే విధంగా సభ ముగిసిన తరువాత ఇదే మార్గంలో రావలెను

4. విశాఖపట్నం నుండి భారి మరియు ఇతర భారి వాహనములు పొట్టి పాడు టోల్ ప్లాజా వద్ద కార్యక్రమం ముగియు వరకు నిలిపి వేయబడును.

5. హైదరాబాద్ నుండి భారి మరియు ఇతర భారి వాహనములు ఇబ్రహింపట్నం ట్రక్ టెర్మినల్ వద్ద కార్యక్రమం ముగియు వరకు నిలిపి వేయబడును. కావున ప్రజలు కార్యక్రమమునకు వచ్చు కార్యకర్తలు, నాయకులు పై సూచించబడిన మార్గములో అమరావతి పునర్నిర్మాణ కార్యకమమునకు వెళ్ళి తెరిగి భద్రముగా వారి గమ్య స్థానములకు చేరుకోవలసినడిగా విజ్ఞప్తి

ఇన్ చార్జ్ పోలీసు కమిషనర్

ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్

విజయవాడ.

★★★